క్లుప్తంగా

మా నమ్మకం నువ్వే జగన్

గిద్దలూరు రూరల్: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ పి.ఖాదర్‌ఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా తిరిగారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పేద ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు లతీఫ్‌ఖాన్, ఖాజాహుస్సేన్, షికుర్, రజానబి పాల్గొన్నారు.

అమ్మ ఆశ్రమానికి ఆర్థిక సాయం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని కొంగలవీడు రోడ్డులో గల అమ్మ ఆశ్రమానికి అంబవరం గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి ఆదివారం ఆశ్రమం నిర్వాహకురాలు శిరిగిరి తిరుపతమ్మకు ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందజేశారు. ఆశ్రమంలో ఉండే వారికి ఆసరాగా ఈ నగదును ఉపయోగించాలని ఆయన కోరారు.

షాపింగ్ కాంప్లెక్స్‌ల వేలం వాయిదా

మార్కాపురం టౌన్: మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 10న గుడ్‌విల్ ఆక్షన్ పద్ధతిలో నిర్వహించాల్సిన కూరగాయల మార్కెట్ స్థానంలో ఏర్పాటు చేయనున్న 80 నూతన దుకాణాలు, తర్లుపాడు రోడ్డులో ట్యాంక్ వద్ద 34 వెజిటబుల్, 20 నాన్‌వెజిటబుల్ దుకాణాల వేలం వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ గిరికుమార్ తెలిపారు. తిరిగి వేలం నిర్వహించే తేదీలను త్వరలో ప్రకటిస్తామని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

త్రిపురాంతకం: దూదేకుల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిపై దాడి చేసిన ఘటనపై ఫిర్యాదు చేసినట్లు ఆసంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎస్ బాజీ పేర్కొన్నారు. త్రిపురాంతకం మండలం వెల్లంపల్లి కి చెందిన ఒక వ్యక్తిపై దాడి జరిగినందున దానిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. తమ కులానికి చెందిన వ్యక్తులపై దాడులు జరిగితే సహించమన్నారు. ఎంపీటీసీ సిద్దయ్య, ఖాసీం వలి, నాసరయ్య, మీరావలి, హుస్సేన్, చిన్న కాశిం పాల్గొన్నారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమ పూజలు, అఖండ హారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి



పెద్దదోర్నాలలోని దూదేకుల కాలనీలో కొనసాగుతున్న జగనన్నే మా భవిష్యత్

పెద్దదోర్నాల: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మండల పరిధిలోని పలు గ్రామాల్లో విజయవంతంగా కొనసాగుతోంది. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ గంటా రమణారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వెన్నా కాశిరెడ్డి తదితరులు పాల్గొని మండల పరిధిలోని దూదేకుల కాలనీలో గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి తేడా ఏమిటో తెలియజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా మద్దతు సర్వేలో భాగంగా ప్రశ్నలను అడిగి పీపుల్స్ సర్వే నిర్వహించారు. అనంతరం ప్రజల అనుమతితో జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్‌లను అటించే కార్యక్రమాన్ని చేపట్టారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు దర్శనం నాగయ్య, యక్కంటి లింగారెడ్డి, యక్కంటి మల్లారెడ్డి, దూదేకుల దర్గయ్య, వార్డు సభ్యులు దానం , నరసింహారెడ్డి పాల్గొన్నారు.

కురిచేడు: రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహనరెడ్డి కొనసాగితే అభివృద్ధి జరుగుతుందని, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని పడమరనాయుడు పాలెం గ్రామంలో ఆయన ఆదివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గండి బాలయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కాపురం: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక 20, 21, 8వ వార్డులో వైఎస్సార్ సీపీ నేతలు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల గురించి వివరించారు. టీడీపీ, వైఎస్సార్ సీపీ పాలనను పోల్చి చెబుతూ.. ప్రజల అనుమతితో వారి ఇంటికి జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు అంటించారు. ఈ నెల 12న మార్కాపురంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈబీసీ నేస్తం సభకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. తాము జగనన్న పాలనలో సంతోషంగా ఉన్నామని, పథకాలన్నీ వలంటీర్ల ద్వారా నేరుగా ఇంటికే వస్తున్నాయని పలువురు లబ్ధిదారులు చెప్పారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ మీర్జా షంషేర్ అలీబేగ్, పీఎల్‌పీ యాదవ్, కౌన్సిలర్లు దొడ్డా భాగ్యలక్ష్మి, దూదేకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ఆదివారం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మురారి, సర్పంచ్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. అర్హులై ఉండి పథకాలు అందనివారు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులను 5 ప్రశ్నలు అడిగి ప్రజా మద్దతు పుస్తకంలో వివరాలు నమోదు చేశారు. అనంతరం వారి అనుమతితో ఇంటికి స్టిక్కర్ అంటించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు డీలర్ రామిరెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్య, టి.రమేష్, రవికుమార్, ఏసురత్నం, తాతయ్య, కాశీరత్నం, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.



జగనన్నే మాభవిష్యత్ స్టిక్కర్లు అంటిస్తున్న దేవప్రసాద్



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న షంషేర్, పీఎల్‌పీ యాదవ్, కౌన్సిలర్లు



స్టిక్కర్ చూపుతున్న మురారి, సర్పంచ్ తదితరులు

టీడీపీ నేతల మాటలు నమ్మొద్దు



కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఉడుముల

- మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి
- మాజీ ఎమ్మెల్యే ఉడుముల

కొనకనమిట్ల: టీడీపీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మొద్దని, ప్రజల ఆశీస్సులతో మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అవుతారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పాతపాడులో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ఏర్పాటు చేసిన వేదికపై ఆయన మాట్లాడారు. వైఎస్సార్ పాలనలో కొనకనమిట్ల మండలంలో రోడ్లు, తాగునీటికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వైఎస్సార్ తనయుడు వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు నెరవేరుస్తూ ముందడుగు వేస్తున్నారని కొనియాడారు. పశ్చిమ ప్రకాశం వరప్రదాయిని పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, పాతపాడు సర్పంచ్ దొంతిరెడ్డి జయమ్మ చినరామిరెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, ఎంపీటీసీ కరేటి నాగలక్ష్మి కోటేశ్వరరావు, సర్పంచ్‌లు పాలూరి లక్ష్మీ సాంబ వెంకటేశ్వర్లు, బేతా ప్రకాష్‌రెడ్డి, అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఉన్నం శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ ఉడుముల గురవారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యేను, సీఐలను సన్మానిస్తున్న ముస్లిం పెద్దలు

కంభం: యంజీ బ్రదర్స్ సర్దార్ అలిఖాన్, గఫార్ అలిఖాన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక కూరగాయల మార్కెట్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఉపవాస దీక్షల అనంతరం కంభం పట్టణం, చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు 2వేల మంది ముస్లింలు ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు, కంభం సీఐ రాజేష్, ఎస్సై నాగమల్లేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు రమణారెడ్డి, యేలం వెంకటేశ్వర్లు ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఇఫ్తార్ విందుకు హాజరైన అతిథులను గఫార్ అలిఖాన్, సయ్యద్ జాకీర్ హుస్సేన్‌లు ఘనంగా సన్మానించారు. కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య, హజరత్ గూడెంకు సర్పంచ్ మహబూబ్ పీరా, సయ్యద్ షంషుద్దీన్, పలువురు నాయకులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గంగాభవాని తిరునాళ్ల



గంగాభవాని అమ్మవారికి పూజలు చేస్తున్న మద్దిశెట్టి శ్రీధర్



ఎడ్ల బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న మద్దిశెట్టి శ్రీధర్

కురిచేడు: మండలంలోని గంగదొనకొండలో వేంచేసి వున్న శ్రీ గంగాభవాని అమ్మవారి తిరునాళ్ల ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిశెట్టి శ్రీధర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎడ్లబండలాగుడు పోటీలను ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీటి వసతితో పాటు అన్నదానం చేశారు. మూడు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీధర్‌తో పాటు జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్.సైదా, కురిచేడు సొసైటీ ప్రెసిడెంట్ మర్రి సుబ్రహ్మణ్యం, దర్శి ఏఎంసీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, మేరువ పిచ్చిరెడ్డి, వైవీ సుబ్బయ్య, వేమా శ్రీనివాసులు, మేరువ సుబ్బారెడ్డి, బెల్లం చంద్రశేఖర్, గోదల సుబ్బారెడ్డి, అందె సుబ్బారెడ్డి, కందె గంగయ్య, చౌడయ్య, కర్నాటి వెంకటరెడ్డి, ఏసురత్నం పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని



అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం. ఉత్తరాయణం చైత్ర మాసం అనూరాధ నక్షత్రం చవితి తిథి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర ఆదివారం తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

గౌడ సంఘం అధ్యక్షునిగా అనిల్ కుమార్



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ

బేస్తవారిపేట: స్థానిక బస్టాండ్‌లోని కంచర్ల కాంప్లెక్స్ ఆవరణలో మండల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కంచర్ల కోటయ్య, అన్ ఎయిడెడ్ బీఈడీ కళాశాలల రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల తిరుపతయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల అధ్యక్షులుగా కంచర్ల అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా దొంతా వెంకట సత్యనారాయణ, కె. వీరనారాయణ, కె. సాయన్న, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల శరభయ్య, కోశాధికారి లక్కు వీరనారాయణ, గౌరవ అధ్యక్షులుగా కంచర్ల తిరుపతయ్య, ఆర్. రంగయ్య, జాయింట్ సెక్రటరీగా కేవీవీ ప్రసాద్, జి. రంగనాయకులు, మహిళా కార్యదర్శి దొంతా నాగమణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇల్లూరి సోమేశ్వరరావు, డీసీహెచ్ పోలయ్య, కార్యదర్శులు సాంబశివరావు, రంగయ్య, జి. శ్రీనివాసులు, డి. అనిల్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ కల్లుగీత జిల్లా డైరెక్టర్ కంచర్ల కాశయ్య పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు



వసంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

చినగంజాం: మండల కేంద్రం చినగంజాంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ మందిరంలో శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం రాత్రి మహిళా భక్తులు లక్ష తులసీ పూజ నిర్వహించారు. ఆదివారం వలివేటి శ్రీనివాసరావు, జ్యోతి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించి, వసంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గుంటూరు చానల్ పొడిగింపునకు నిధులు ఇవ్వాలి

పర్చూరు: గుంటూరు చానల్‌ను పర్చూరు వరకు పొడిగించుటకు నిధులు మంజూరు చేయించాలని నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా రాజమోహనరావు, కోట హరిప్రసాద్‌లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్‌ను కోరారు. ఆదివారం పందిళ్లపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆమంచిని కలిసిన 21 మంది రైతులు తమ సమస్యలను విన్నవించారు. అనంతరం ఆయనకు వినతి పత్రం అందజేశారు. గుంటూరు చానల్ పర్చూరు వరకు పొడిగించాలన్న రైతాంగ ఆందోళన ఫలితంగా 2019లో రూ.274.53 కోట్ల పరిపాలన అనుమతి లభించిందని, అయితే నిధులు విడుదల కాలేదని, రైతుల ఆందోళన తరువాత ప్రభుత్వం సర్వేలు చేసి టెండర్‌లు పిలిచిందని ఆయనకు వివరించారు. వారి సమస్యను విన్న ఆమంచి సానుకూలంగా స్పందించి నిధులు విడుదలకు తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీ సరళాదేవి, లావు టాడేశ్వరి, బోడావుల కృష్ణకుమారి, పర్వతనేని భూలక్ష్మి, కే నిర్మల, చాగంటి రామసీతమ్మ,డీ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



ఆమంచికి వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

ఘనంగా ఈస్టర్ వేడుకలు



హైదరాబాద్‌లోని చర్చి వద్ద కుటుంబ సభ్యులతో పురపాలక శాఖ మంత్రి సురేష్

యర్రగొండపాలెం: జీసెస్ పునరుత్థాన సందర్భంగా ఆదివారం ఈస్టర్ పండగను ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హైదరాబాద్‌లోని తన స్వగృహంలో ఈస్టర్ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకున్నారు.

పెద్దదోర్నాల: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఈస్టర్ పర్వదిన వేడుకలను క్రైస్తవ సోదరులు ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామాల్లో భక్తులు భారీగా ప్రార్థనలు చేసుకునేందుకు చర్చిలకు తరలి రావటంతో భక్తులతో ఆలయాలు కిక్కిరిశాయి. మండల కేంద్రంలోని క్రైస్తు చర్చి, జీసస్ హీలింగ్ టెంపుల్, ఏబీఎం, తెలుగు బాప్టిస్టు, ఇవాంజిలికల్, లూథరన్, ,లూదరన్ చర్చి, రోమన్ క్యాథలిక్ చర్చి, లివింగ్ ఇవాంజిలికల్, ఫెలోషిప్, క్రీస్తు పిలుస్తున్నాడు తదితర చర్చిలల్లో ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలుగు బాప్టిస్టు చర్చిలో సంఘకాపరి కృపాకర్ యేసుక్రీస్తు బోధనలు వినిపించారు.

పెద్దారవీడు: మండలంలో గ్రామాల్లో చర్చిల్లో ఈస్టర్ పండగను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు ఆదివారం నిర్వహించారు. పెద్దారవీడులో తెలుగు బాపిస్ట్ చర్చిలో సంఘ కాపరి రెవరెండ్ గుర్రం శేఖర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు శిలువ మరణం పొంది తిరిగి మూడో దినాన సమాధి నుంచి సజీవునిగా లేచిన దినాన్ని ఈస్టర్ పండుగ రోజుగా జరుపుకుంటారని తెలిపారు. ఏసుక్రీస్తు జీవితం ఆదర్శనీయమని, ఆయన బోధనలు అనుసరించడం ద్వారా పాప విముక్తి కలిగి పరలోకం రాజ్యం చేరుతామని చెప్పారు. సంఘ పెద్దలు, యవ్వనస్తులు, సండే స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

దొనకొండ: మండలంలోని అన్ని గ్రామాలల్లో ఈస్టర్ పండగను క్రై స్తవ సోదరులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం సిలువ మరణం పొందిన క్రీస్తు ఆదివారం తెల్లవారు జామున పునరుత్థానం పొందారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఈస్టర్ సందేశాన్ని వివరించారు. దొనకొండలోని ఏబీఎం, ఆర్‌సీఎం, సీఎస్ఐ, బెరాకా, కల్వరీ, లూథరన్ తదితర చర్చీలలో క్రైస్తవ సోదరులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.

మార్కాపురం టౌన్: ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం అర్ధరాత్రి స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని ఆర్‌సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యేసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ నడుచుకోవాలని పాస్టర్ సూచించారు.

త్రిపురాంతకం: మండలంలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలుగు బాప్టిస్ట్ చర్చి, ఆర్‌సీఎం, లూథరన్ చర్చి,లతో పాటు ప్రముఖ చర్చిల్లో క్రీస్తు సందేశాన్ని వినిపించారు.

కురిచేడు: ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ దర్శి నియోజకవర్గ అధ్యక్షుడు రెవరెండ్ ముక్తిపుడి కిరణ్‌బాబు, మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ షేక్ కాశీంతో పాటు పలువురు పాస్టర్లు ప్రార్థనలు చేశారు. క్రీస్తు పునరుత్థానం గురించి తెలుసుకున్నారు.



పెద్దారవీడు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మహిళలు



పెద్దదోర్నాలలో తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు




కీర్తనలు ఆలపిస్తున్న మహిళలు



కురిచేడు: ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవ మహిళలు



ప్రార్థనలో పాల్గొన్న ఏబీఎం సంఘస్తులు



దొనకొండలో..